జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 15 అక్టోబర్ 2024




# పేదల బియ్యం దళారుల పాలు

**సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ కరువు**

**బియ్యం మాఫియా పై, సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**




**తిరుమలాయపాలెం, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు, కాకరవాయి గ్రామాలు కేంద్రంగా సరిహద్దు రాష్ట్రాలకి చౌక ధరల బియ్యం తరలి పోతున్నాయి. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదు... కొందరు చౌక దుకాణదారులు, వినియోగదారులకు కిలో బియ్యానికి 10 రూపాయలు చెల్లిస్తూ వారి వద్ద నుంచి నేరుగా బియ్యం తీసుకొని దళారులకు 15, 16 రూపాయలకు అమ్ముతున్నారు. అంటే కూర్చున్న చోట నుండి కింటాకు 500 రూపాయలతో పాటు ప్రభుత్వం ఇచ్చే కమిషన్ బస్తాల విక్రయానికి ఆదాయం చౌక దుకాణదారుడుకి సమకూరుతుంది. కొంతమంది రేషన్ డీలర్లు దుకాణదారులను మభ్యపెట్టి బియ్యం బాగోలేదని చెప్పి నగదు - మిగతా3లో

## మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి దంపతులను

# సన్మానించిన సొసైటీ పాలకపక్షం ..





**తల్లాడ, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్):**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులను గంగదేవిపాడు సొసైటీ ప్రతినిధులు సన్మానించారు. సొసైటీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించినందుకు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. చైర్మన్ రాయల శేషగిరిరావు ఆకస్మిక మరణంతో నూతన చైర్మన్ గా తూము వీరభద్రరావు, వైస్ చైర్మన్ గా పోనుగుమాటి రమేష్, కోఆప్షన్ సభ్యులుగా పాసంగలపాటి శైలజాను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా 60 లక్షలతో నూతనంగా నిర్మించిన సొసైటీ కార్యాలయానికి ప్రారంభించేందుకు వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, గణేశుల రవి, పాసంగులపాటి లక్ష్మి నారాయణ, పోట్రు శరత్ బాబు, పొట్రు శీను, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# డిసిసిబి అధికారుల జాడేది?

**విచారణ ఏది... చర్యలేవి...?**

**అవినీతి పై మౌనమేల....!**

**సిబిసిఐడి.. ఏసిబి... లోకయుక్త కు వెళ్లే ఆలోచనలో....?**




**కల్లూరు అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):**

కల్లూరు ప్రాథమిక సహకార పరపతి సంఘం లో జరిగిన అవినీతి అక్రమాలపై అధికారుల మౌనమేల... ప్రజలు చీ...చీ...అంటున్న నవ్విపోదురు నాకేంటి సిగ్గు అన్న చందంగా అధికారుల తీరు మారిందా అని ప్రజలు డిసిసిబి అధికారుల జాడెక్కడ అని అసహ్యించుకుంటున్నారు.సంవత్సరం కాలము నుండి ఈ అవినీతి భాగోతం బయటపడిన అధికారులకు ఏమాత్రం చలనం లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంలో దాగి ఉన్న ఆంతర్యం ఏమిటో ఎవరికి అంతుచిక్కని ప్రశ్నగానే మారింది సాక్షాత్తు సొసైటీ డైరెక్టర్,అన్యాయనికి గురైన బాధితులు,పత్రికలు ఘోషిస్తున్న అధికారులలో ఎందుకు చలనం రావటం లేదో అర్థం కాని ప్రశ్నగానే మిగిలిపోయింది.అవినీతి జరిగితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని వారి సంగతి చూస్తాం డాం... డుష్ ... - మిగతా3లో

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం....ఎంఎల్ఏ మట్టా.

సత్తుపల్లి అక్టోబర్14 ప్రజా జ్యోతి. : రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని సదాశివుని పాలెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి గాను ఏ గ్రేడ్ సన్న ధాన్యానికి 2320, కామన్ గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలను, అంతేగాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు ప్రకటించిన 500 రూపాయలు బోనస్ ను రైతు ఖాతాలోకి జమ చేస్తామని అన్నారు. ఎలక్షన్ హామీలు భాగంగా రైతులకు బోనస్ ఇస్తామని, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అందజేస్తున్నామని, కాంగ్రెస్ లక్ష్యం రైతుని రాజు చేయడమేనని, ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేరుస్తున్నామని అన్నారు. రైతులు దళారుల నమ్మి తమ పండించిన ధాన్యాన్ని అమ్ముకోవద్దని, ప్రభుత్వమే కొనుగోలు చేసి నేరుగా రైతు అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు. గ్రామంలో రైతులందరూ సహకరించుకొని, ధాన్యాన్ని తేమ, చెత్త, రాళ్లు ,లేకుండా శుభ్రం చేసుకుని సీరియల్ ప్రకారం కాటా వేపించుకోవాలని, మీల్ కు రవాణా చేసిన డీటెయిల్స్, ట్రక్ షీట్స్,రైతు వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేసిన తర్వాత



రైతు ఖాతాలో జమవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఐకెపి ఏపీఎం సుబ్బారావు, ఏఈఓ ఆశాజ్యోతి, సి సి రామారావు, కమిటీ సభ్యులు సరోజినీ, వెంకటలక్ష్మి ,నాగిని బి శాంతి, కృష్ణయ్య ,డైరెక్టర్ వినుకొండ,కృష్ణ రైతులు రాజేంద్రప్రసాద్ రెడ్డి, రమేష్, నాగబాబు,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి వి హెచ్ పి ఎస్ అధ్యక్షులుగా రెడ్డి బోయిన.

కారేపల్లి, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి:భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా రెడ్డేబోయిన వెంకటేశ్వర్లుకు సోమవారం నియమితులైనారు. నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్. భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రెడ్డబోయిన వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ, ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రెడ్డబోయిన వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో BVHPS ప్రభుత్వ ఉద్యోగుల



విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలో ఉన్న వికలాంగుల ప్రభుత్వ ఉద్యోగస్తుల హక్కులకై పోరాటం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ప్రభుత్వ ఉద్యోగుల విభాగం బలోపేతానికి కృషి చేస్తారని, త్వరలోనే సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం చేపడుతానని తెలిపారు.

# వడ్డే శాంతమ్మకు ఘన నివాళులు అర్పించిన మాస్ లైన్ నాయకులు.



కారేపల్లి, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి: సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ సింగరేణి మండల నాయకులు, రైతు సంఘం జిల్లా నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు మాతృమూర్తి వడ్డే శాంతమ్మ సెప్టెంబర్ 30వ తేదీన మరణించారు. సోమవారం వారి స్వగ్రామమైన మండల పరిధిలోని విశ్వనాథపల్లి లో పెద్దకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, జిల్లా కార్యదర్శి గోగినపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, ఆవుల అశోక్ ,సి వై పుల్లయ్య, డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ ,డివిజన్ నాయకులు గుగులోత్ తేజా నాయక్, ఎన్.వి రాకేష్, ధారావత్ లక్ష్మణ్, కేళోత్ లక్ష్మణ్, మండల నాయకులు ధారావత్ సక్రు, పులకాని సత్తిరెడ్డి, చల్లా రాజు, బిక్క సాని భాస్కర్, రాము, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం.



ప్రారంభించిన మండల స్పెషల్ ఆఫీసర్ కే. నవీన్ బాబు.

కారేపల్లి, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను మండల స్పెషల్ ఆఫీసర్ కే. నవీన్ బాబు సోమవారం ప్రారంభించారు. అనంతరం మండల ఐకెపి APM పిడమర్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటుచేసిన రైతుల అవగాహన సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ కేవలం సన్న రకం వరి ధాన్యం మాత్రమే కనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలకు మద్దతు ధర రూ 2320 లు పొందాలని తెలిపారు. అలాగే రైతులు తమ పంటను కల్లాలలో పూర్తిగా ఆరబెట్టుకుని ఆ వరి ధాన్యం తో పాటు,రైతు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పట్టాదారు పాస్బుక్ జిరాక్సును తప్పనిసరిగా సమర్పించాలి, తదుపరి వారికి చెల్లించవలసిన నగదును బ్యాంక్ ఖాతాలో ఆన్లైన్ ద్వారా జమ చేయడం జరుగుతుంది. రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎస్. సంపత్ కుమార్ ,మండల అభివృద్ధి అధికారి జి.సురేందర్, మండల వ్యవసాయ అధికారి బి. అశోక్ , ఎంపీ ఓ ఎం.రవీంద్ర ప్రసాద్ , కారేపల్లి సొసైటీ సీఈవో హనుమంతరావు, గ్రామ సమాఖ్య సభ్యులు, సీసీలు షేక్ సోంద్ సాహెబ్,రైతులు పాల్గొన్నారు.

# గౌడ సంఘానికి వంట గిన్నెల వితరణ.



కారేపల్లి, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన కసగాని నవాబు, లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు కసగాని శ్రీనివాస్ కారేపల్లిలో గౌడ సంఘానికి సోమవారం వంట గిన్నెలు వితరణగా ఇచ్చారు.ఏదైనా కార్యక్రమాల సమయంలో టెంట్ హౌస్ ల నుండి నగదు వెచ్చించి తెచ్చుకోకుండా శ్రీనివాస్ సొంతగా రూ. 20వేల విలువచేసే గిన్నెలను కొనుగోలు చేసి కుల పెద్దలకు అందించారు. వీటితో కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్దలు దాతను అభినందించారు.

## బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం..



ప్రతి నెల మందుల ఖర్చు అందిస్తా.. మోదుగు బాలకృష్ణ..

తల్లాడ, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన రిపోర్టర్ అద్దంకి సురేష్ అనారో గ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ సోమవారం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నగదును బాలకృష్ణ సురేష్ కు అందించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ సురేష్ కు అవసరమయ్యే మందులు నిమిత్తం ప్రతినెల నగదును అందిస్తామని పేర్కొన్నారు. నిరుపేదలను, అభాగ్యులను, వృద్ధులను ఆదుకోవడమే తమ సేవాసమితి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కం రావు, బీసీ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షుడిగా నిమ్మల సురేష్ నియామకం



తిరుమలాయపాలెం, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి : తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం అధ్యక్షులుగా నిమ్మల సురేష్ ని నియమించారు. వివరాల్లోకి వెళ్ళితే... జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు టి ఆర్ చందర్, సూచనతో జిల్లా అధ్యక్షులు లింగబోయిన శ్రీనివాస్ ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి పోశం నాగార్జున ఆధ్వర్యంలో నిమ్మల సురేష్ కి తెలంగాణ బీసీ సంఘం తిరుమలాయపాలెం మండల అధ్యక్షులుగా భాధ్యతలు అప్పగిస్తూ, బిసి సంఘ అభివృద్ధికి కృషి చేయలని, సురేష్ ఇంకా మునుముందు మరిన్ని భాధ్యతలు నిర్వహించాలని మండల అధ్యక్షులుగా నియనించటం జరిగిందని అయన ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్ష్మీపురం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్..





తల్లాడ, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడారు. గ్రామ మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి బాలశౌరి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం బొగ్గుల కృష్ణారెడ్డిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి మోహన్ రెడ్డి, సిలువేరు సైదులు స్వామి, గుర్రాల రామకృష్ణారెడ్డి, ఇనపనూరు రామాంజనేయులు, శీలం నారాయణరెడ్డి, శీలం అనిమి రెడ్డి, శీలం గోవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఇనపనూరు జయరాజు, గుర్రాల అచ్చిరెడ్డి, లింగాల నారాయణ, ఎల్లంకి శ్రీను, మడుపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## కూసుమంచిలో పార్కింగ్ రోడ్లను మింగేస్తున్న దుకాణాలు



ట్రాపిక్ తో ఇబ్బంది పడుతున్న వాహనదారులు





పాలేరు అక్టోబర్ 14 ప్రజా జ్యోతి: కూసుమంచి మండల కేంద్రంలో నీ బస్టాండ్ సెంటర్ ఖమ్మం - సూర్యాపేట ,నేలకొండపల్లి రోడ్డు ప్రాంతాలలో రోడ్డుకిరువైపులా పలు దుకాణాలు పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించి తమ వ్యాపారాలు కొనసాగించడంతో రాకపోకలు సాగించే వాహన దారులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి కూసుమంచి మండల కేంద్రానికి వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు , పాఠశాలలకు ,కళాశాలకు రాకపోకలు సాగించే విద్యార్థులు ,ప్రయాణికులు ట్రాఫిక్ అంతరాయంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటు తోపుడు బండ్లు సైతం రోడ్డుకి ఇరువైపులా పెరగడంతో వాహనదారులు ట్రాఫిక్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. దుకాణాలు సైతం పార్కింగ్ రోడ్లపైనే తమ వ్యాపారాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దీంతో బస్టాండ్ సెంటర్ రింగ్ సర్కిల్, ఖమ్మం సూర్యాపేట , నేలకొండపల్లి రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ రోడ్లను సైతం ఆక్రమించడంతో రాకపోకలు సాగించే వాహన వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే కుడలిలో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని పాదచారులు సైతం భయాందోళనకు గురయ్యే పరిస్థితి కూసుమంచి బస్టాండ్ సెంటర్లో కనిపిస్తున్న కూడా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు ప్రజల్లో నుండి వినిపిస్తున్నాయి. ఆర్ అండ్ బి శాఖ ,పోలీస్ శాఖ స్పందించి కూసుమంచి బస్టాండ్ సెంటర్లో ఆక్రమించుకున్న పలు దుకాణాలపై ట్రాపిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పేదల బియ్యం దళారుల పాలు

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చి పంపించేస్తున్నారు. వీరు కూర్చున్న దగ్గరనే బస్తాకు 500 సంపాదిస్తూ నెలకు సుమారు ఒక్కొక్క షాపు నుండి 100 కింటాల నుంచి 120 క్వింటాల వరకు బయటకు విక్రయిస్తూ నెలకు 70, 80 వేలు సంపాదిస్తూ ఏడాదికి లక్షల గడిస్తున్నారు. వీరికి దళారులు అడ్వాన్స్ గా నెలకు ముందే 30 వేల నుండి 50 వేలు, లక్ష రూపాయల వరకు అడ్వాన్స్ చెల్లిస్తూ వాళ్ల ఆటోలో డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్నారు. ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన బియ్యాన్ని రేషన్ దుకాణదారులు, దళారులు దర్జాగా అమ్ముకుంటూ నెలకు లక్షల్లో సంపాదిస్తున్నారు. అడిగితే ఎవరికి ఇవ్వాల్సినవి వారికి ఇస్తున్నాం అనే సమాధానం చెబుతున్నారు. ప్రజలెవరు రేషన్ షాపులు ఇచ్చే బియ్యాన్ని తినట్లేదని అందుకే మేము అమ్ముతున్నాము, దళారులు కొంటున్నారనే విధమైన నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం కోసమెరుపు. నెలకు లక్షల్లో చేతులు మారుతున్నాయి. కూర్చున్న చోటనే వీరికి దర్జాగా వేళల్లో జీతం వచ్చినట్టు ధనం వస్తోంది. ఇందులో బినామీలు చాలామంది ఉన్నారు. దళారీలు ఆటోలు కొనుగోలు చేసి ఆంధ్ర కాకినాడ ప్రాంతాల్లో ఉన్న దళారులకు 20 రూపాయలకు విక్రయిస్తున్నారు.. వారు



వారి అవకాశాన్ని బట్టి రీసైకిలింగ్ మిల్లర్లకు లేదా దళారులకు 25 నుంచి 30 రూపాయలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.. తిరుమలాయపాలెం మండల కేంద్రం తోపాటు పిండిప్రోలు కాకరవాయి ప్రాంతాల్లో రేషన్ బియ్యం పై ఎవరూ నిఘా పెట్టడం లేదు, సివిల్ సప్లై అధికారులు దృష్టి పెట్టకపోవడం, పట్టించుకోకపోవడం అవకాశం ఉన్నంత వరకు దోచుకుంటున్నారు. రెవిన్యూ సివిల్ సప్లై అధికారులు అడ్డదారులలో అమ్ముకోవడాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే గాని ఇటువంటి అక్రమ దందాలకు అడ్డు కట్ట పడదు. దీనిపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పాతర్లపాడు మత్స్యకార సొసైటీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి

తిరుమలాయపాలెం, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి :మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఉన్నటువంటి ఊర చెరువు సొసైటీలోని కొంతమంది దళారులు అక్రమ సంపాదనకు తెరలేపిన వైనం ఈ విషయమై మత్స్యకార సొసైటీ సభ్యులు సోమవారం మాట్లాడుతూ 55 మంది సభ్యులతో కూడిన పాతర్లపాడు మత్స్యకారుల సొసైటీలో 2017 నుండి 2022 వరకు కొంతమంది దళారులు చేరి ఒక వ్యక్తికి లీజుకీయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చేప పిల్లలను కూడా ప్రతి సంవత్సరం ఎవరైతే లీజుకు తీసుకుంటారో ఆ సదరు వ్యక్తికే 30 వేల రూపాయలకు అమ్మకం జరుగుతుంది, ఈ సొసైటీలో ఉన్న 55 మందిలో 25 మంది నిర్ణయమే ఇష్టారాజ్యంగా నడుస్తుందని, 30 మందికి సొసైటీ సభ్యత్వం పేరుతో కొత్తగా చేరినటువంటి ప్రతి సభ్యుడు వద్ద నుండి 5100 రూపాయలు చొప్పున వసూలు చేశారని, మత్స్యశాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా గాని పట్టించుకోవడం లేదు, రెండవసారి 2022 నుంచి 2026 వరకు కూడా సదరు వ్యక్తికి అగ్రిమెంట్ చేయడం జరిగింది, ప్రభుత్వం సరఫరా చేస్తున్న చేప పిల్లలకు ఆ సదరు వ్యక్తి 30000 రూపాయలు ఇచ్చి తాను చేప పిల్లల పోయకుండా ఈ పిల్లలనుంచే తన అక్రమ సంపాదన చేయడం మొదలుపెట్టాడు, ఇది గత పది సంవత్సరాల నుంచి ఇలాగే జరుగుతున్న వైనం కానీ నిజమైన మత్స్య కార్మికులమైన మాకు దీని ద్వారా మేము సర్వం కోల్పోతున్నామని వాటినుండి మాకు వచ్చే ఆదాయం ఏమీ మా దగ్గరకు రానివ్వట్లేదని మత్స్యకారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా తమ గోడును పట్టించుకోవట్లేదని మాలో ఉన్న పదిమంది ఏ నిర్ణయం



తీసుకుంటే ఆ పది మందిని ఏకం చేసుకొని సొసైటీ నడిపిస్తున్నారు తప్ప కొత్తగా మేము వచ్చిన మాకు సొసైటీ నుంచి ఏ ఆధారం లేకుండా చేసి మా పొట్టలు కొడుతున్నారని మిగతా 30 మంది మత్స్య కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేసినారు, మా చెరువు మా సంపద గవర్నమెంట్ వారు మాకు బతుకుదెరువు కోసం ఇచ్చిన చాప పిల్లల ద్వారా మేము మా కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని గవర్నమెంట్ వారు మాకు సహాయం చేస్తుంటే మా మధ్యన చేరిన దళారులు మాత్రం మమ్మల్ని మోసం చేస్తూ గత ఏడు ఎనిమిది సంవత్సరాల నుంచి ముఖం చాటేస్తూ మమ్ములను చెరువు దగ్గరకు రాకుండా చేస్తూ మా సంపాదన కొల్లగొడుతున్నారని తెలియజేసారు. ఈ సమావేశంలో చింతల వెంకన్న, కోతులు రాంబాబు, కోతుల శ్రీను, కోతుల అనిల్, కోతుల హరీష్, కోతుల బిక్షం, చెన్నబోయిన రాములు, చెన్న బోయిన ఏకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో పొలిటికల్ హీట్ పెంచిన అలయ్ బలయ్

**సంగారెడ్డి :** ఒకే రోజు ఆందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్, ఃఖీూ పార్టీల వేర్వేరు అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించడంతో జిల్లాలో పొలిటికల్ హీట్ పెరిగింది. తాడ్ దాన్ పల్లి వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో అలయ్ బలయ్, సంగుపేట వద్ద మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హజరయ్యారు. ఇరు పార్టీలు భారీ జనసమికరణకి ప్లాన్ వేసాయి. ప్రతి ఏడాది వేర్వేరు తేదీల్లో అలయ్ బలయ్ నిర్వహించే నేతలు, ఈ సారి ది ఒకే రోజు నిర్వహిస్తుండటంతో ఆందోల్ రాజకీయాలు వేడెక్కాయి.

# కోర్టు స్టే తెచ్చుకున్న ఆర్బీఎక్స్ ఇంటి యజమానులు

**హైదరాబాద్:** హైదరాబాద్ లో మా ఇళ్ళు కూల్చివేయవద్దు ఆర్బీఎక్స్ రాసిన ఇండ్ల యాజమానులు అంటూ కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో చైతన్యపురి, ఫణిగిరి కాలనీ, సత్యానగర్, కొత్తపేట లో మూసి పరివాహక ప్రాంతల్లో ఏ ఇంటి వద్ద చూసిన కోర్ట్ స్టే లే కనిపిస్తున్నాయి

# సాయిబాబా మరణం బాధాకరం

**హైదరాబాద్ :** జైలు నుండి విడుదల అయి స్వేచ్ఛ వాయువు పిల్చక ముందే సాయిబాబా మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.

# వరి రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దు



## ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి సుమన్ చక్రవర్తి

తిరుమలయపాలెం, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి : వరి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన వరి కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకొని లాభపడాలని, దాన్యం కొనుగోలు కేంద్ర ప్రత్యేక అధికారి సుమన్ చక్రవర్తి అన్నారు. మండల పరిధిలోని జల్లేపల్లి, జూపెడ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు చేస్తామని జూపెడ గ్రామంలో ఐకెపి కేంద్రం ద్వారా వడ్లు కొనుగోలు చేయబడతాయని వివరించారు. ఈ కేంద్రాలకు వడ్లు అమ్మడం ద్వారా ఒక కిం కింటాకు గాను సన్న రకానికి 2.320 రూపాయలు చెల్లిస్తామని, లావు రకానికి 2.300 చెల్లించబడతాయని సన్న రకానికి మరో 500 రూపాయలు బోనస్ చెల్లించబడుతుందని తెలిపారు. ప్రతి వరి రైతు ప్రభుత్వం నిర్దేశించిన కేంద్రాల్లో వడ్లు విక్రయించాలని, దళారుల నమ్మి మోసపోవద్దని సూచించారు. వడ్లు కొనుగోలు చేసిన వారంలోపు రైతుల ఖాతాలో వారు సూచించిన బ్యాంకు ఖాతాలో నగదు జమవుతాయని, ఈ కేంద్రాల ద్వారా ఎలాంటి దళారులకు తావు లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాల కృష్ణ, తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, ఏపిఎం అలివేలు మంగా, తిరుమలాయపాలెం సీఈవో శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు రమేష్, శ్రీకాంత్, వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు, గ్రామ పెద్దలు ఉన్నం వెంకయ్య, పోట్ల జగదీష్, దివ్యల శ్రీనివాస్, పోట్ల కిరణ్, సీసీలు, వివోఏ లో తదితరులు పాల్గొన్నారు.

# 22 ఏండ్ల తర్వాత మళ్లీ అదే పాఠశాలలో...
# ఆత్మీయ కలయికతో బాల్యాన్ని గుర్తు చేసుకున్న స్నేహితులు





పాలేరు అక్టోబర్ 14 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలంలోని జీళ్ళచెర్వు ఉన్నత పాఠశాలలో2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ బాల్యాన్ని ఉపాధ్యాయులతో స్నేహితులతో గడిపిన బాల్యాన్ని గుర్తుచేసుకొని ఏరా బాగున్నావా ఏం చేస్తున్నావ్ అని ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.వారి వారి పిల్లలు కుటుంబ సభ్యులతో పూర్వ విద్యార్థుల హాజరవడంతో పాఠశాల ఆవరణం పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులతో నిండిపోయింది.వివిధ వృత్తులు, ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రస్తుత బిజీ షెడ్యూల్లో కూడా స్నేహబంధమే ముఖ్యమంటూ ఓచోట కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా ఏదైనా చేద్దామంటూ ముందుకు కదిలారు.పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కనపెట్టి మళ్లీ బాల్యంలోకి లీనమై గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు.మరొకసారి కలుద్దాం అంటూ ఒకరికొకరు ఆత్మీయ వీడుకోలు చెప్పుకున్నారు. ఆత్మీయ కలయికకు కృషిచేసిన భరత్, హరికృష్ణ, వీరబాబు, బద్దు, ఆంజనేయులు, సైదులు, స్రవంతి గౌతమి, తదితరులను తోటి విద్యార్థులు అభినందించారు.వాళ్లకు చదువు నేర్పిన గురువులు రాజయ్య,, సీతారాం, అనిత, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు లను పూర్వ విద్యార్థులు దంతాల. వీరబాబు, సురభి వెంకటేశ్వర్లు ,కొండ.







శేఖర్ రావు, బట్టు. లింగయ్య మల్లెం .వీరభద్రం, భట్టు. భాస్కర్, ఇంటూరి .భరత్ నల్ల మల్ల .హరికృష్ణ, తాలూరి. దిలీప్, కుమ్మరి కుంట్ల. వెంకటేశ్వర్లు, కుమ్మరి కుంట్ల. సైదులు, అయితగాని. ఎల్లయ్య, లింగన్న బోయిన వెంకటరమణ, మడ్డూరి. బ్రహ్మం, కుమ్మరి కుంట్ల రమాదేవి, ఇంటూరి .గౌతమి, పోటు. స్రవంతి, వెంకటలక్ష్మి , వడెంపుల. హరికృష్ణ ఉపాధ్యాయులను శాలువలతో ఘనంగా సన్మానించారు.

# డిసిసిబి అధికారుల జాడేది?

-మొదటిపేజీ తరువాయి

అంటూ ప్రగల్బాలు పలికే అధికారుల జాడే లేకుండా పోయిందని చర్చ కల్లూరులో జోరుగా సాగుతుంది కారణమేమిటి అవినీతి జరగలేదా...లేక అధికారులకు తెలియలేదా...తీరిక లేకపోయిందా...లేదా అమ్యమ్యాలకు లోనైనారా..కాసులకు కక్కుర్తి పడ్డారా..సంగతి తేల్చాల్సిన జిల్లా బాసులు మౌనమేల..? ఏ శాఖలోనైనా బలమైన ఆరోపణ వస్తే మొట్టమొదట ప్రాథమికంగా చేయవలసిన పని అధికారులు విచారణకు ఆదేశించడం తరచుగా చూస్తాం కానీ అలా జరగలేదు. విచారణ జరగకపోవడంలో అవినీతి జరగలేదని అనుకున్నారా లేక అమ్యమ్యాలకు కట్టడి చేశారా అన్న ప్రశ్నలు ప్రజల్లో నుండి వ్యక్తమవుతున్నాయి.సొసైటీలో ఇంతటి అవినీతి జరిగినా అక్రమాలకు పాల్పడినా విచారణ ఏది చర్యలేవి అంటూ మండలంలో ఎక్కడ చూసినా ఆ నోట ఈ నోట బహిరంగముగానే చర్చ జరుగుతుంది.బాధితులు న్యాయం కోసం సిబిసిఐడి,ఎసిబి, లోకాయుక్త మెట్లు ఎక్కనున్నట్లు కనిపిస్తుంది.

### కమిషన్ గోల్ మాల్

ప్రాథమిక సహకార పరపతి సంఘంలో ఖరీఫ్,రబీ పంటల సమయాలలో రైతుల వద్దనుండి సేకరించిన ధాన్యం వ్యాపారంలో సిబ్బందికి ప్రభుత్వం 10 శాతం కమిషన్ ఇవ్వటం జరుగుతుంది. ఈ కమిషన్ గోల్ మాల్ అయినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు మిన్నట్టుకున్నాయి.బ్యాంకు నుండి డ్రా చేసిన కమిషన్ ఏమైంది ఎవరి ఖాతాలోకి జమైంది అన్న విషయం రహస్యంగానే ఉంచారు.లక్షల రూపాయలు దారి మళ్లించింది ఎవరు... సహకరించిన సూత్రధారులు ఎవరు? ఎవరి వాటా ఎంత...? నీకెంత... నాకెంత అన్న విషయము తెలియాలి.కానీ ఇప్పటివరకు ఏ అధికారి నిగ్గుతేల్చిన పరిస్థితి కనపడలేదు....? ఇప్పటికైనా కమిషన్ గోల్మాల్ లెక్క తేలుస్తారా వేచి చూడాల్సిందే.

### అంతా రహస్యమే ఎందుకు...?

ప్రాథమిక సహకార పరపతి సంఘం నందు గతంలో సీఈవోగా పనిచేసిన చారి రిటైర్మెంట్ అయిన కొన్ని గంటల వ్యవధిలోని హడావుడిగా గుట్టు చప్పుడు కాకుండా సీఈఓ ను ఎన్నుకోవడం చారి ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వకుండానే విధుల్లో రావడం చూస్తే గండికోట రహస్యం లాగా మారింది.ఈ కార్యాలయంలో పనిచేసే సీనియర్ అధికారి స్టాఫ్ అసిస్టెంట్ పుల్లారావు,నూతన సీఈఓ అయిన సబ్ స్టాఫ్ బీరవెల్లి శ్రీనివాసరావు,కంప్యూటర్ ఆపరేటర్,డైలీ వెజ్ వర్కర్లు పనిచేస్తున్నారు.

### ఎది నిజం

ప్రాథమిక సహకార పరపతి సంఘం లో నూతనముగా సీఈఓ అయిన బీరవల్లి శ్రీనివాసరావు 2006 లో సబ్ స్టాఫ్ గా జాయిన్ అయినారు. 2006 నుండి 2021 వరకు అధికారులు ఇచ్చిన నివేదికను బట్టి రికార్డులు పరిశీలించగా సబ్ స్టాఫ్ గానే విధులు నిర్వహించినట్లు ఆధారాలు కనపడుతున్నాయి.

### ఏమి జరిగింది

ప్రస్తుతం సీఈఓ బాధ్యతలు నిర్వర్తిస్తున్న బీరవల్లి శ్రీనివాసరావు నేను 2006 నుండి సబ్ స్టాఫ్ గా కాకుండా క్లర్కుగా విధులలో జాయిన్ అయినాను అని అధికారులకు తాను వాంగ్మూలం ఇవ్వడం వలన రికార్డు పరంగా ఇరుక్కున్నట్లు తెలుస్తుంది. రికార్డులు పరిశీలించగా సంఘములో ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా సంబంధిత రికార్డులను అధికారులు ఆడిట్ చేస్తారు వీటిపై మరల సంవత్సర కాలమున అసిస్టెంట్ రిజిస్టర్ ఆడిట్లు నిర్వహిస్తారు.స్టేట్మెంట్ షోవింగ్ ది పర్టికులర్స్ ఆఫ్ స్టాఫ్ వర్కింగ్ ఇన్ ది సొసైటీ ఫామ్ లో అధికారులు ఎవరెవరు,ఎప్పుడు జాయిన్ అయ్యారు వారి హోదాతో పాటు పూర్తి వివరాలు ఆ నివేదికలలో పొందుపరిచి వాటిని డిసిసిబి కల్లూరు,డిసిసిబి ఖమ్మం వారికి సమర్పిస్తారు.2006 నుండి 2021 వరకు ప్రస్తుత సీఈఓ శ్రీనివాసరావు సబ్ స్టాఫ్ గానే ఉన్నారు.

### చర్యలు తీసుకోరూ సారూ

సొసైటీలో జరిగిన అవినీతి అక్రమాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి ఉన్నతాధికారులతో నిష్పక్షపాతంగా విచారణ జరిపించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే...కొసమెరుపు ఏంటంటే బాధితులు న్యాయం కోసం అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై సిబిసిఐడి,ఎసిబి, లోకయుక్తకు వెళ్లే ఆలోచనలు ఉన్నట్లు తెలుస్తుంది.

## కలెక్టరేట్‌లో జవాను ఆత్మహత్య

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలక్టరేట్ లో స్ట్రాంగ్ రూం వద్ద ఓ కానిస్టేబుల్ గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణంలోని ఎన్ జీ ఓస్ కాలనీకి చెందిన జీ.శ్రీనివాస్ ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ, కలెక్టర్ కార్యాలయంలోని ఉ20 స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. సాయంత్రం ఒక్క సారిగా ఫైర్ సౌండ్ రావడంతో అక్కడే వాచ్ మెన్ గా పనిచేస్తున్న ఇమామ్ పాషా వచ్చి చూసే వరకు కానిస్టేబుల్ శరీరంలోకి బుల్లెట్ దిగి కుప్పకూలి పోయాడు. విషయం తెలిసిన జేసీ డేవిడ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూసైడ్ కు గల కారణాలు తెలువదని డీఎస్పీ తిరుపతి తెలిపారు... మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

## టోల్ ప్లాజాలలో బారులు తీరిన వాహనాలు

**నల్గొండ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని హైదారాబాద్ – విజయవాడ హైవేపై వాహనాల రద్దీ కొనసాగుతుంది. దసరా పండుగ కోసం సొంత ఊర్లకు వెళ్లిన వారంతా.. తిరిగి హైదరాబాద్ కు ప్రయాణమవుతున్నారు. నిన్న మధ్యాహ్నం నుంచి హైదారాబాద్ వైపు వెళ్లే వాహనాల సంఖ్య అమాంతంగా పెరిగింది. ఉమ్మడి నల్లగొండ పరిధిలో..ఎన్హెచ్ 65 మీద ఉన్న ఉన్న కేతేపల్లి మండలలోని “కొర్లపహాడ్” టోల్ ప్లాజా.. చౌటుప్పల్ మండలంలోని “పంతంగి” టోల్ ప్లాజా దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతుంది. దీంతో.. రెండు టోల్ ప్లాజాల దగ్గర కిలో మీటరు మేర వాహనాలు బారులు తీరాయి. మరో వైపు..

## మద్యం మత్తులో ఈత పందెం యువకుడిని కాపాడిన పోలీసులు

**రాజన్న సిరిసిల్ల :** ముస్తాబాద్ లో మద్యం మత్తులో ముగ్గురు యువకులు ఈత పందెం వేసుకున్నారు. పెద్దమ్మ గుడి చెరువులో అవతలి ఒడ్డుకు ఎవరు తొందరగా చేరుతారోనని ఛాలెంజ్ విసురుకున్నారు. ఇద్దరు యువకులు మధ్యలో అలిసిపోయి వెనక్కి వచ్చేసారు. మరో యువకుడు సుమంత్ నాయక్ మధ్యలో ఇరుక్కొని బండరాయిని పట్టుకుని

# కొండా రాజీనామా లేనట్టే...

**వరంగల్ :** తెలంగాణ రాజకీయాల్లో కొండా సురేఖ ఓ చిన్న సునామినే సృష్టించారు. ఓ సోషల్ మీడియా పోస్టు ద్వారా రేగిన దుమారం కొండా సురేఖ కేటీఆర్‌పై చేసే ఆరోపణల క్రమంలో నాగార్జున కుటుంబాన్ని టార్గెట్ చేయడంతో అసలు వివాదం ప్రారంభమయింది. రాజకీయాలతో సంబంధం లేని సినీ కుటుంబాన్ని టార్గెట్ చేయడంపై ఇండస్ట్రీ ఘాటుగా స్పందించింది. అయితే తర్వాత కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. కానీ వివాదం మాత్రం కొనసాగుతోంది. కొండా సురేఖపై నాగార్జున రెండు పరువు నష్టం పిటిషన్లు దాఖలు చేశారు. వాటిపై వాంగ్మూలాలు నమోదు చేస్తున్నారు. ఇప్పుడు ఆ అంశానికి ప్రాధాన్యత లేదని కోర్టుకు చేరిందని ఇక రాజకీయం ఏమీ లేదని కాంగ్రెస్ తేల్చేసోంది. సురేఖతో రాజీనామా చేయించాలని హైకమాండ్ తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలకు సూచనలు చేసినట్లుగా ప్రచారం జరిగింది. ప్రియాంకా గాంధీ అక్కినేని అమలతో మాట్లాడారని కూడా చెప్పుకున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ వైపు నుంచి కొండా సురేఖను రాజీనామా చేయాలని అడిగినట్లుగా లేదని కనీసం మందలించినట్లుగా కానీ ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. పైగా కొండా సురేఖ ఒంటరి కాదని ఆమెను అదే పనిగా టార్గెట్ చేస్తే మేమంతా ఉన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగానే హెచ్చరికలతో కూడిన ప్రకటనలు చేశారు.



ఆ తర్వాత నాగార్జునపై కబ్జా కేసు కూడా నమోదు అయింది. ఈ పరిణామాలను బట్టి చూస్తే కొండా సురేఖకు కాంగ్రెస్ పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచిందని స్పష్టమవుతోదంని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా స్పందించలేదు. కానీ కేటీఆర్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన తర్వాత ఓ మీడియా సమావేశంలో పరోక్షంగా స్పందించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను కామెడీ చేశారు. పరువు నష్టం దాఖలు చేశారట.. పరువు నష్టం పిటిషన్ అని ఎద్దేవా చేసే ప్రయత్నం చేశారు. ఆ ప్రకారం చూస్తే కొండా సురేఖ విషయంలో రేవంత్ రెడ్డి ఏ మాత్రం అసంతృప్తికి గురి కావడం జరగలేదని ఆమెకు పూర్తి స్థాయిలో సపోర్టుగా ఉన్నారని అర్థమవుతుంది. నిజానికి ఇలాంటి రాజకీయ వివాదాలు వచ్చినప్పుడు సొంత పార్టీ నేతలకు నైతికంగా మద్దతుగా నిలకవకపోతే పార్టీ నేతల్లో స్థైర్యం తగ్గిపోతుంది. తమపై విపక్షాలు ఏదైనా వివాదాలు సృష్టించినా ఇంతేనా అనుకుంటారు. అదే సమయంలో విపక్ష పార్టీలకు బలం వస్తుంది. అలాంటి వివాదాలను మరిన్ని తెరపైకి తెస్తారు. ఈ రాజకీయంపై రేవంత్ రెడ్డికి స్పష్టత ఉంది కాబట్టి బీఆర్ఎస్ ట్రాప్‌లో పడలేదని చెబుతున్నారు. నాగార్జున విషయంలో కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి సానుకూల అభిప్రాయం లేదు. బీఆర్ఎస్ నేతలతో నాగార్జునకు మంచి సంబంధాలు ఉన్నాయనేది బహిరంగరహస్యం. ఆయన ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఆర్థిక వనరుల పంపిణీలో ఒక టూల్ అని గట్టిగా నమ్ముతారు. అందుకే కొండా సురేఖ వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పెద్దగా స్పందించలేదు. సురేఖకు నైతిక మద్దతు అందించారు. కొండా సురేఖకు అండగా ఉండటంలో రేవంత్ పర్ ఫెక్ట్ స్ట్రాటజీని పాటించారని కాంగ్రెస్ వర్గాలు కూడా సంతృప్తిగా ఉన్నాయి.